జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
గురువారం 26
డిసెంబర్ 2024



## క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి కృషి



4



# సరికొత్త ఒరవడిని క్రియేట్ చేసిన రేవంత్

### నాటి నుంచి నేటి వరకు ఏదో ఒక విధంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. సరికొత్త ఒరవడి సృష్టిస్తున్నారు.

### అన్ని వర్గాల వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ.. వారి పురో అభివృద్ధికి బాటలు వేస్తున్నారు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఏడాది క్రితం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నాటి నుంచి నేటి వరకు ఏదో ఒక విధంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. సరికొత్త ఒరవడి సృష్టిస్తున్నారు. అన్ని వర్గాల వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ.. వారి పురో అభివృద్ధికి బాటలు వేస్తున్నారు సమాజంలో దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ఎంత వివక్షకు గురవుతారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే వారికి ఉపాధి కల్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అద్భుతమైన నిర్ణయాన్ని తీసుకుంది. ఇది అన్ని వర్గాల ప్రజల నుంచి మెచ్చుకోలను పొందుతోంది. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాక అధ్యక్షుడు ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో రేవంత్ రెడ్డి ఈ పని మొదలుపెట్టారు. సిరిసిల్ల పట్టణంలో ప్రభుత్వ సహకారంతో పెట్రోల్ బంకును ఏర్పాటు చేశారు. అందులో ట్రాన్స్ జెండర్లకు, దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తూ రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సిరిసిల్ల జిల్లా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం వీరికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది. వారికి ఉపాధి కల్పించడానికి ఈ పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేసింది. దీనికోసం రెండున్నర కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఈ పెట్రోల్ బంకును సిరిసిల్ల పురపాలక పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాల - మిగతా3లో

## ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు...

క్రైస్తవులు కు అత్యంత ప్రీతికరమైన పండుగ, క్రిస్మస్ పర్వదినం ఈ సందర్భంగా క్రైస్తవులంతా తెల్లవారుజాము నుండి ఆలయాల్లో ప్రార్ధనలో ముమ్మరంగా పాల్గొన్నారు. పాటలతో జీసస్ ను పూజించారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రతి చర్చికి వెళ్లి ప్రార్థనలో పాల్గొని, స్వీట్ బాక్స్ లు,కేకులు



## ఇంటర్మీడియెట్ ఉచిత విద్య కోసం దరఖాస్తులకు ఆహ్వానం

వికారాబాద్ కేంద్రంగా నడుస్తున్న గయాసుద్దీన్ బాబు ఖాన్ చారిటబుల్ ట్రస్ట్(జీబీకే) ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ (హెచ్ ఐ ఇ) జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఉచిత సీటు కోసం పదో తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హెచ్ఐఈ డైరెక్టర్ జావేద్ హుద్ తెలిపారు. బుధవారం ఖమ్మం నగరంలోని సితార హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులుకు (బాలురు) డిసెంబర్ 15 నుండి జనవరి 15 వరకు ఆన్లైన్లో హైసెట్-25 పరీక్ష నిర్వహిస్తున్నట్లు హెచ్ఐఈ డైరెక్టర్ జావేద్ హుద్ అన్నారు.



## సరికొత్త ఒరవడిని క్రియేట్ చేసిన రేవంత్

-మొదటిపేజీ తరువాయి

సమీపంలో ఏర్పాటు చేసింది.. ఈ పెట్రోల్ బంక్ లో ఒక ట్రాన్స్ జెండర్, 24 మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. దానికంటే ముందు వీరికి పెట్రోల్ బంక్ నిర్వహణలో శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వం ఉదారమైన నిర్ణయం తీసుకోవడంతో వీరికి ఆర్థికంగా స్థిరత్వం లభించింది.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగుల్లో సంతోషం వెల్లి విరుస్తోంది. ప్రభుత్వం ఉపాధి కల్పించడంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. బంక్ మేనేజ్మెంట్లో శిక్షణ ఇచ్చి.. ఉద్యోగం ఇవ్వడం పట్ల వారు ఉబ్బి తబ్బిబవుతున్నారు. తమకు జీవనోపాధి కలిగించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం గొప్పగా ఉందని దివ్యాంగులు చెబుతున్నారు. తమలాంటి వారికోసం ఇలాంటి ఆలోచన చేయడం ఆనందంగా ఉందని వారు వివరిస్తున్నారు. పెట్రోల్ బంక్ లో ఉద్యోగం చేయడం వల్ల తమకు నెలకు 18 దాకా వేతనం వస్తుందని దివ్యాంగులు చెబుతున్నారు.

కేవలం సిరిసిల్లలో మాత్రమే కాకుండా.. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ట్రాన్స్ జెండర్లకు, దివ్యాంగులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఆయా జిల్లాల అధికారులతో ప్రయత్నాలు చేస్తోంది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో పట్టుదలతో ఉండడంతో అధికారులు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. త్వరలో రాష్ట్ర మొత్తం దివ్యాంగులతో, ట్రాన్స్ జండర్లతో పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపారాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మొత్తంగా ఈ విప్లవాత్మక నిర్ణయం ద్వారా సమాజంలో అన్ని వర్గాల వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని సంకేతాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తున్నారు.



# కమాన్ పూర్ గ్రామ పంచాయతీని నగర పంచాయతీగా ఏర్పాటు చేయాలి

**కమాన్ పూర్ :** కమాన్ పూర్ గ్రామ పంచాయతీని నగర పంచాయతీగా ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీజేపీ నాయకులు మాట్లాడారు. చిన్న గ్రామ పంచాయతీలు నిధుల కొరతతో కొట్టుమిట్టాడు తున్నాయని ఆరోపించారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుండి ఇప్పటికే సిద్దిపల్లె, శాలపల్లె, బుర్రకాయల పల్లెలతో సిద్దిపల్లె గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసి కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విస్తీర్ణాన్ని కుదించడం జరిగిందన్నారు. మళ్ళీ మరోమారు కిష్టంపల్లె, బాపూజీ నగర్, పిల్లిపల్లె లతో కలిపి కిష్టంపల్లె నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. దీంతో కమాన్ పూర్ గ్రామపంచాయతీ విస్తీర్ణం కుదించకపోతుం దని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కమాన్ పూర్ గ్రామపంచాయతీ విస్తీర్ణం పెరిగే అవకాశాలు సన్నగిల్లే అవకాశాలున్నా యన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా కమాన్ పూర్ గ్రామపంచాయతీ నుంచి మరో నూతన గ్రామపం చాయతీ విభజన జరగకుండా ప్రయత్నించాలని సూచించా రు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే పంచాయతీల విభజన ఎలా చేస్తారని ప్రశ్నించారు. అలాంటి నిర్ణయం వెలువడితే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం పునరాలోచన చేసి గతంలో ఏర్పాటు చేసిన సిద్దిపల్లె గ్రామ పంచాయతీని కమాన్ పూర్




గ్రామ పంచాయతీలో విలీనం చేయాలని, అలాగే మరో కొత్త గ్రామ పంచాయతీగా కిష్టంపల్లె ఏర్పాటును విరామించుకోవా లని కోరారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీని నగర పంచాయతీగా ఏర్పాటు చేసే విధంగా పోరాటం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఎవరు వచ్చిన రాకపోయినా బీజేపీ ఆధ్వర్యంలో కమాన్ పూర్ నగర పంచాయతీ ఏర్పాటు కోసం ఉద్యమిస్తామని వెల్లడించారు. ఈ విలేకర్ల సమావేశం లో బీజేపీ మండల అధ్యక్షులు జంగపెల్లి అజయ్, సీనియర్ నాయకులు మట్ట శంకర్, మచ్చగిరి రాము, మల్లారపు అరుణ్ కుమార్, కొయ్యడ సతీష్ యాదవ్, వడ్ల కొండ తిరుపతి, జంగపెల్లి సారయ్య,కొమ్ము శ్రీనివాస్, గోపు పర్వతాలు, గట్టు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహార్ వాజపేయి శత జయంతి

**దేవనకొండ :** దేవనకొండ మండల కేంద్రంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహార్ వాజపేయి గారి శతజయంతి వేడుకలు స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి భారతరత్న గ్రహీత అటల్ బిహార్ వాజపేయి గారి శతజయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు ఏ ఉచ్చురప్ప, టిడిపి మాజీ ఎంపీటీసీ ఆకుల వీరేష ,బిజెపి మండల అధ్యక్షుడు బోడ రవికుమార్ ,మాజీ సైనికులు రామాంజనేయులు, , మాజీ ప్రధానమంత్రిని స్మరించు కుంటూ మాజీ ప్రధానమంత్రి అణు పరీక్షలు 1974 లో తొలిసారిగా అణుపరీక్ష జరిపిన విధానం గురించి భారతదేశం ,



లాహోర్ ఒప్పందం, కార్గిల్ యుద్ధము లో బాగంగా అధీనరేఖ దాటి పాకిస్తాన్ ఆక్రమించుకున్న ప్రదేశాలను భారత సైన్యం, భారత వాయుసేన సహకారంతో తిరిగి స్వాధీనపరుచుకుంది అలాగే జాతీయ రహదార్ల ప్రాజెక్టు, విదేశీ విధానం, ఆర్థిక సంస్కరణలు వంటి వాటిపై వివరించడం జరిగింది. అటల్ బిహారీ వాజపేయి శత జయంతి కార్యక్రమంలో మండల కూటమి నాయకులు , వార్డు మెంబర్స్ మరియు స్థానిక ప్రజలు పాల్గొని ఆయనకు నివాళులు అర్పించడం జరిగినది.

# ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు... పాల్గొన్న ఎమ్మెల్యే...మట్టా













**-చర్చిలకు కేకులు, స్వీట్ బాక్స్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.**

**సత్తుపల్లి డిసెంబర్25 ప్రజా జ్యోతి.**

క్రైస్తవులు కు అత్యంత ప్రీతికరమైన పండుగ,క్రిస్మస్ పర్వదినం ఈ సందర్భంగా క్రైస్తవులంతా తెల్లవారుజాము నుండి ఆలయాల్లో ప్రార్థనలో ముమ్మరంగా పాల్గొన్నారు. పాటలతో జీసస్ ను పూజించారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రతి చర్చికి వెళ్లి ప్రార్థనలో పాల్గొని, స్వీట్ బాక్స్ లు,కేకులు అందజేసి ప్రార్థనలో పాల్గొన్నారు. చర్చికి వచ్చిన భక్తులను పలకరిస్తూ,ఆప్యాయంగా వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు ఘనంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ పండుగని, ఏసుప్రభు క్రైస్తవల కోసం, ప్రజల మార్పు కోసం మానవ రూపంలో పుట్టి, మనుషులను శాంతి మార్గం వైపు,నడిపించే విధంగా మానవ రూపాన్ని ఎంచుకున్నారన్నారు. భూమి మీద ఉన్న ప్రతి ఒక్కరు రక్షణ పొందాలని, సత్యమును గూర్చి అనుభవం, జ్ఞానం పొందాలని,అందుకే రక్షకుడు ఉదయించాడని ఆమె తెలిపారు. ఆయనకు అన్ని సౌకర్యాలు ఉన్న తను తాను తగ్గించుకునే విధంగా బెత్లహేములో ఒక పశువుల పాకలో జన్మించడం ఆయన నిదర్శనానికి ఆదర్శం అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన మార్గంలో నడుచుకుంటూ,తప్పు చేయకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి చర్చిలోకి దంపతులు,కాంగ్రెస్ నాయకులు హాజరై క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. చర్చిలలో క్రైస్తవులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, గాదే చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,రఫీ, కమల్ పాషా,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,భీమిరెడ్డి సుబ్బారెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,గంగ్ర విజయ సారధి రెడ్డి,డిఎన్ చారి, వినుకొండ కృష్ణ,మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, తోట సుజలారాణి, పాస్టర్లు, క్రైస్తవులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శబరిమలై కు సైకిల్ పై యాత్ర



**సత్తుపల్లి డిసెంబర్25 ప్రజా జ్యోతి.**

సత్తుపల్లి పట్టణానికి చెందిన బేతిని శేషగిరి స్వామి ఇరుముడి సందర్భంగా బుధవారం సైకిల్ పై శబరిమలై కు యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో విశేష పూజా కార్యక్రమం నిర్వహించి, ఇరుముడి కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని, పంచలింగ, క్షేత్రసందర్శన కోసం 5వ సారి సైకిల్ పై యాత్ర నిర్వహిస్తున్న స్వామికి ఆలయ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. సైకిల్ పై శబరిమలై చేరటానికి 1600 కిలోమీటర్లు ఉంటుందని, అందరూ ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన కోరినాడు. ఈ కార్యక్రమంలో దోసపాటి అమరలింగేశ్వర రావు, బొంతు శ్రీనివాసరావు, ద్రోణం మల్లికార్జున శర్మ,భీమిశెట్టి శ్రీనివాసరావు, పోలిశెట్టి శివకుమార్, దురిసేటి శ్రీనివాస్ లు ఉన్నారు.

## నూతన వావ్ ఎకో మోటార్స్ వారి ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను ప్రారంభించిన తుంబురు దయాకర్ రెడ్డి





**పాలేరు డిసెంబర్25 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గం,ఖమ్మం రూరల్ మండలం, ఎదులాపురం, వరంగల్ క్రాస్ రోడ్ నందు బుధవారం వార్త ఆఫీస్ ఎదురుగా వావ్ ఎకో మోటార్స్ వారి ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన హంగులతో చాలా అధునాతన సాంకేతిక సదుపాయాలతో కూడిన బైక్లు మార్కెట్ లోకి రావడం, కాలుష్య నివారణ కు దోహద పడుతుందని, చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. రాబోవు రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా కాలుష్య నివారణ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బైక్ నడిపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా. శివ రామకృష్ణ, భూక్యా సురేష్ నాయక్, షోరూం నిర్వాహకుడు అజ్మీరా. రాజేష్, ఖమ్మం రూరల్ మండల నాయకులు కళ్లెం శేష్ రెడ్డి, కొక్కు. రాజు, భరత్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి... దాసరి

**-చర్చిలకు స్వీట్స్ కేకులు పంపిణీ చేసిన దాసరి.**



**సత్తుపల్లి డిసెంబర్25 ప్రజా జ్యోతి.**

గంగారం అభివృద్ధి ప్రదాత, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధు బాబు ఆధ్వర్యంలో సుమారు 20 చర్చిలకు కేకు, స్వీట్ బాక్స్ లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి చర్చికి వెళ్లి ఆయనే స్వయంగా పాల్గొని, క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదిన సందర్భంగా ప్రతి క్రైస్తవులు సుఖ సంతోషాలతో,అభివృద్ధి చెందాలని, గతంలో కూడా చర్చిలకు బల్లలు,కుర్చీలు నిర్మాణ పనులు చేసామని, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకోలగట్ల చెన్నకేశవరావు ,కావేటీ అప్పారావు, జల్లిపల్లి వాసుదేవరావు, బత్తుల నారాయణ, కోటమర్తి జవహర్లాల్, కోటమర్తి రమేష్, యామాల ముత్యాలరావు, కొండపల్లి పాల్గొనుడు,పారేపల్లి బాలాజీ, షేక్ సుభాని, నడ్డి రాంబాబు, సోయం వెంకటేశ్వరావు, కోడపాక గాంధీ, కాలసాని నాగేశ్వరరావు, కువరపు శివ, వాడే మల్లేష్, పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి





**పాలేరు డిసెంబర్ 25 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి మండలం పరిధిలోని ముత్యాల గూడెం గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై తాటికొండ రామారావు (50) అనే రైతు మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని ముత్యాల గూడెం గ్రామానికి చెందిన తాటికొండ రామారావు అనే రైతు 8 ఎకరాల వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రెండు ఎకరాల భూమిని వరి పంట సాగు చేస్తున్నాడు. వరి నాటు పెట్టేందుకు నీరు అవసరం కాగా బుధవారం మధ్యాహ్నం వ్యవసాయ బోరు వద్దకు వెళ్లాడు. వ్యవసాయ బోరుకు చెందిన మోటార్ కు నిచ్చెన సహాయంతో బోరు మోటారుకు విద్యుత్ సరఫరా కనెక్షన్ ఇస్తుండగా సర్వీస్ వైరు తెగి ప్రమాదవశాత్తు తెగిన విద్యుత్తు వైరు చేతికి తగిలి విద్యుత్ షాక్ కొట్టింది. దీంతో కింద పడిపోవడంతో పొలంలో ఉన్న కొంతమంది కూలీలు సంఘటన స్థలానికి వచ్చి గమనించి విద్యుత్తు సిబ్బందికి సమాచారం ఇచ్చారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి చూడగా అప్పటికే రైతు తాటికొండ రామారావు మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. రైతు రామారావు మృతితో ముత్యాల గూడెంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మండలంలో ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

**-హాజరైన జర్నలిస్టులు రాజారావు, రవితేజ..**



**తల్లాడ, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):**

యేసుక్రీస్తు జన్మదిన వేడుకలను బుధవారం తల్లాడ మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసుక్రీస్తు పుట్టుక యొక్క గొప్పతనాన్ని సంఘుస్తులకు వివరించారు. లోక రక్షకుడు జన్మించిన వెంటనే సర్వలోకానికి వెలుగు వచ్చిందని, ఆయనే సృష్టికర్త అని పేర్కొన్నారు. తల్లాడ మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలు జరిగాయి. మల్లవరం గ్రామంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఏపూరి రాజారావు, అక్కిశెట్టి రవితేజ, దాసరి శ్రీనివాసరావు హాజరై ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు. చర్చిలో క్రైస్తవ పాస్టర్లు ఒకరినొకరు స్వీట్లు తినిపించుకొని సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయ్ శత జయంతి వేడుకలు

**- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడ్డం. వెంకటేశ్వర్లు**

**పాలేరు డిసెంబర్25 ప్రజా జ్యోతి**



కూసుమంచి మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన నాయకుడు అని ఈయన బ్రహ్మచారి. ఇతను మొదటిసారిగా రెండవ లోక్‌సభకు ఎన్నికయ్యారు అని 3వ, 9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్‌సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు అన్ని ఆయన అన్నారు. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు అన్ని 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు అన్ని ఆయన అన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారు. అనారోగ్య కారణాల వల్ల క్రియాశీల రాజకీయాలనుండి తప్పుకున్నారు. ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం మార్చి 12, 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25ను సుపరిపాలనా దినంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. వాజ్పేయి గారు అజాతశత్రువు తన వ్యక్తిత్వంతో పార్టీలకతీతంగా దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచినటువంటి వ్యక్తి, తన చివరి శ్వాస వరకు భారతదేశ అభివృద్ధికై కృషి చేశారని,వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి నరేష్, యూవమోర్చ మహేందర్ నాయక్, శంకర్, చింటూ, వెంకన్న పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి







**పాలేరు డిసెంబర్25 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గంలో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ, ఎదులాపురం, గుదిమళ్ళ, కొండాపురం గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో, తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ఫాస్టర్ లు దయాకర్ రెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో వావ్ ఎలక్ట్రికల్ స్కూటీ షోరూంను ప్రారంభించారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలం బచ్చోడులో రామసహాయం అరవింద్ రెడ్డి తల్లి సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని వాజ్ పేయిని స్ఫూర్తిగా తీసుకోవాలి

**-తల్లాడలో ఘనంగా జయంతి వేడుకలు..**

**తల్లాడ, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):**



భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 100 సంవత్సరం జయంతి వేడుకలు తల్లాడ రింగ్ రోడ్ సెంటర్ లో బిజిపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు పలువురు హాజరై వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి వాజ్పేయి పార్టీకి చేసిన అభివృద్ధి సహకారాన్ని గుర్తు చేసుకున్నారు. అనేక సేవలందించి భారతరత్న పురస్కారాన్ని కూడా పొందారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు, తేజవత్ బాలాజీ, ఆపతి వెంకట రామారావు, చల్ల నాగులు, రాయల రమేష్, సంగీతం సాయిచంద్, కటికి నరసింహారావు, పులి వెంకటేశ్వర్లు,వెంకటేశ్వర్లు,శ్రీను, నరసింహారావు, రాము, సైదులు, కృష్ణారావు, చల్లా నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, పెరిక కిరణ్, నరసింహారావు, సుధాకర్, రామారావు, అభి, మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి కృషి

**-తుమ్మల నాగేశ్వర రావు**

**-క్రిస్మస్ పండగ సందర్భంగా ఖమ్మం సిఎస్ఐ చర్చీలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

క్రిస్టియన్ మైనార్టీల సర్వతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చి కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొని ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్, బిషప్ లు మంత్రికి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రేమ, కరుణ, సహనం, శాంతి, త్యాగం, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని లోక రక్షకుడు యేసు ప్రభువు అందించిన మహోన్నతమైన సందేశం అందరికీ ఆదర్శమని, ఆ ప్రభువు చల్లని చూపు ప్రజల మీద ఉండాలని, అందరూ బాగుండాలని, ప్రభువు ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవలు అందించేలా శక్తినివ్వాలని ప్రార్ధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి క్రిస్టియన్ మైనారిటీ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, క్రిస్టియన్





మైనారిటీలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలు చర్చిలకు కేక్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్






**కల్లూరు డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):**

క్రిస్మస్ సందర్భంగా మండలంలో ఉన్న పలు చర్చిలకు కేక్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్. బుధవారం మండల పరిధిలోని రఘునాథ బంజర గ్రామంలో ఉన్న పలు చర్చిలకు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కేకులను ఆయా గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా పంపించడం జరిగింది. రఘునాథ బంజర్ లో కుక్కా రానా ఆధ్వర్యంలో తమ సీనియర్ నాయకులను కలుపుకొని పలు చర్చిల్లో పాస్టర్లకు కేక్ ను అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సీ కాలనీ చర్చిలో కుక్క రానా, వేమిరెడ్డి వెంకటరెడ్డిలు కలసి కుర్చీలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కేక్ అందించిన ఎమ్మెల్యే రాఘమై దయానంద్ కి, చర్చిల వద్దకు వచ్చి అందించిన నాయకులకు పలు సంఘాల పాస్టర్లు, సంఘస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నాటి రామకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, కుక్కా సాంబయ్య, పాశం నాగేశ్వర రావు, జానపాటి భాస్కరరావు, చిన్న వెంకటి, రావుల నరసింహా రావు, ముళ్ళపాటి కృష్ణయ్య, బండి సూర్యనారాయణ, కుక్క అంజయ్య, రావుల వెంకటి, సీతారాములు, బండి రామారావు, తీగల చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలు



**పెనుబల్లి, డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి):**

పెనుబల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బొర్ర నరసింహారావు అధ్యక్షతన మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు వియం బంజర రింగ్ సెంటర్ నందు వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, ఆయన జయంతిని పురస్కరించుకుని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు బ్రెడ్లు, పండ్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఈ.వి రమేష్, పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఈవి రమేష్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన నాయకుడు. ఈయన బ్రహ్మచారి. ఇతను మొదటిసారిగా రెండవ లోక్‌సభకు ఎన్నికయ్యారు. మధ్యలో 3వ, 9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్‌సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారు. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి



1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు అని అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి నాయుడు గోవర్ధన్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, సత్యనారాయణ రెడ్డి, కొనకల వెంకటస్వామి, తేజావత్ కృష్ణ, కెలోతు రమేష్, కోటా సుధాకర్, చెక్కిలాల మంగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి

**-కాంగ్రెస్ నాయకులు అడపా అనిల్ చౌదరి..**



**తల్లాడ, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):**

సమాజంలో ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు సూచించిన ప్రేమ, శాంతి మార్గంలో నడిచి సుఖ సంతోషాలతో జీవించాలని కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా నాయకులు అడపా అనిల్ చౌదరి పేర్కొన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని నూతనకల్ గ్రామంలో జరిగిన వేడుకలకు ఆయన హాజరై కేక్ పంచి పెట్టారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమాయి దయానంద్ అందించిన కేక్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరికోల్లు వంశీ, పాస్టర్లు సంఘస్తులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో చర్చిలకు కేక్ లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు






**తల్లాడ, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):**

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేసిన క్రిస్టమస్ కేకులు, స్వీట్లను బుధవారం తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. గ్రామంలో ఉన్న మూడు చర్చీ లకు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబుల సీతారామిరెడ్డి, బండి బాలశౌరి ఆధ్వర్యంలో కేకులను పాస్టర్లకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే పంపిణీ చేసిన ఈ కేకులను క్రైస్తవ సోదరులకు అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు సూచించిన శాంతి మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాస్టర్లు సంఘస్తులు పాల్గొన్నారు.

## ఏసుప్రభు , ద్వారా అందరికీ శాంతి సమాధానము. క్రిస్మస్ సందేశంలో బిషప్ సగిలి ప్రకాష్ దీవెనలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

సెయింట్ జోసఫ్ కో కేథడ్రాల్ నందు కథలిక ఖమ్మం జిల్లా బిషప్ శ్రీశ్రీ సగలి.ప్రకాష్ క్రిస్మస్ పర్వదినాన్ని సందర్భం గా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, ప్రపంచానికి శాంతి కలగ జెసిన యేసు క్రీస్తు ద్వారా శాంతి, ప్రజలందరికీ ఉండాలని దీవెనలు అందజేసినారు . ప్రార్థనకు ముందుగా ఊరేగింపుగా భక్తులు మేళముతో మత పెద్దలను గుర్రపు బగ్గీలో ఊరేగింపుగా తీసుకొని వచ్చినారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ తలపల .ఆంథోనీ, ఫాదర్ లు, బి.జయరాజు, ఐసాక్,%ఎ%.రాజు, జోజి రెడ్డి, కనపర్తి.ప్రకాష్, గువ్వల ప్రవీణ్,విజయ్, రాయప్ప,, సిస్టర్, సుందరి, నక్షత్రం, సిస్టర్స్,కమిటీ సభ్యులు, పెద్దలు, యూత్ సభ్యులు , పాటల బృందం బాలశౌరి, ప్రభాకర్, రాజు, రామక్రిష్ణ, ఎం ప్రసాద్ , మురళి, శ్రీను జోసఫ్, మరి దాసు, సుందరి సరోజిని మార్గరెట్ నాగరాజు తదితరులు,పాల్గోన్నారు.

## మండలంలో పలు చర్చిలకు స్వీట్స్ పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):**

క్రిస్మస్ సందర్భంగా మండలంలో ఉన్న పలు చర్చిలకు స్వీట్స్ పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.బుధవారం మండల పరిధిలోని రఘునాథ బంజర గ్రామంలో ఉన్న పలు చర్చిలకు మాజీ ఎమ్మెల్యే సండ్ర స్వీట్ బాక్స్ లను ఆయా గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా పంపించడం జరిగింది.రఘునాథ బంజర్ లో కావట్టి నరసయ్య ఆధ్వర్యంలో తమ సీనియర్ నాయకులను కలుపుకొని పలు చర్చిల్లో పాస్టర్లకు స్వీట్ బాక్స్ లను అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్సీ కాలనీ చర్చిలో మిఠాయిలు అందించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి,చర్చిల వద్దకు వచ్చి అందించిన నాయకులకు పలు సంఘాల పాస్టర్లు,సంఘస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కావట్టి నరసయ్య బండి వెంకటి,జానపాటి రామారావు,భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కారాయిగూడెంలో క్రిస్మస్ వేడుకలు





**పెనుబల్లి, డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి):**

పెనుబల్లి మండల పరిధిలోని కారాయిగూడెం గ్రామంలో బుధవారం క్రిస్మస్ పండుగ సంబరాలు కొత్త కారాయిగూడెం గ్రామానికి చెందిన కర్రీ కమలాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రీ కమలాకర్ నాగమణి దంపతులు చర్చిలో ప్రత్యేక ప్రార్దనలు చేసి కేక్ కటింగ్ జరిపి సోదరి సోదరమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త కారాయిగూడెం గ్రామంలో ఉన్న నాలుగు చర్చలకు రైస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త కారాయిగూడెం ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పెనుబల్లి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ బైర్ల మనోహర్

**పెనుబల్లి, డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి):**



పెనుబల్లి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా కుప్పనకుంట్ల గ్రామానికి చెందిన బైర్ల మనోహర్ ను నియమిస్తున్నట్లు సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ బుధవారం నియమస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ గా తనను నియమించడం ఎంతో ఆనందంగా ఉందని. నమ్మకంతో నాకు ఇచ్చిన పదవికి న్యాయం చేకూరుస్తాను, పార్టీ పటిష్టతకు అన్ని విధాల కృషి చేస్తాను అని అన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా జరుపుకొనే అతిపెద్ద పండుగ క్రిస్మస్



**భానుపురి/ సూర్యాపేట కల్చరల్**

ప్రపంచవ్యాప్తంగా కులమతాలకు అతీతంగా జరుపుకునే అతిపెద్ద పండుగ క్రిస్మస్ పండగని సూర్యాపేట డిఎస్పి రవికుమార్ తెలిపారు. బుధవారం క్రిస్మస్ పురస్కరించుకొని కాసింపేట బేతెస్త చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి వృద్ధులకు, వితంతువులకు, చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అజ్ఞానం అంధకారం, అవివేకం, అనాలోచన ఇవన్నీ లోకంలో సంచరిస్తున్న సమయంలో, సమాజం అతలాకుతలం మవుతున్న సమయంలో దేవుడు మానవ శరీరధారియై ఈ లోకంలో సంచరించాడు అని తెలిపారు. క్రిస్మస్ సంబరం అనేది ఒక ప్రాంతం ఒక గ్రామం ఒక మండలం ఒక దేశానికి సంబంధించింది కాదని ప్రపంచవ్యాప్తంగా కుల మతాలకతీతంగా జరుపుకునే పండగ ఏదన్నా ఉన్నదంటే అది క్రిస్మస్ పండగ అని తెలిపారు. అలాంటి క్రీస్తు వేడుకల్లో మనం ఉండడం ఆనందదాయక అన్నారు. క్రీస్తు శకం, క్రీస్తు పూర్వం అని పాటలో చదువుకుంటామని, క్రీస్తు శకం అంటే క్రీస్తు పుట్టిన కాలం, క్రీస్తుపూర్వం అంటే క్రీస్తు పుట్టక మునుపని, ఇప్పుడు క్రీస్తు శకం అంటే క్రీస్తు పుట్టిన కాలంలో మనం ఉండడం ఆనందదాయకం గౌరవప్రదం అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సతీమణి కవిత, బేటిష్ట మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్, హెప్సిబా, అనంతుల నాగరాజు తప్పెట్ల తిరుపతి మీసాల తీతు బుడిగ నాగరాజు ఆదిమాళ్ళ బాబు మామిడి వెంకన్న మామిడి కిరణ్ రామకృష్ణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





